

రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ
తెలంగాణ, హైదరాబాదు.

తెలంగాణ ప్రభుత్వం
మహిళాభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ - చైల్డ్ లైన్ ఫౌండేషన్

బడిలోగానీ, బడి బయటగానీ వేధింపులకు గురవుతున్నా

ఆపదలో, కష్టాలలో ఉన్న పిల్లలను రక్షించదానికి

CHILD LINE 1098 NIGHT & DAY
24 HOUR NATIONAL HELPLINE

పిల్లలతో పనిచేయిస్తున్నా, వారిని బడికి పంపకుండా వేరే కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నా

కుటుంబ సభ్యులు గానీ, బంధువులు గానీ ఇబ్బందికరంగా, అసభ్యంగా ప్రవర్తిస్తున్నా

1098 (పది-తొమ్మిది-ఎనిమిది) ఉచిత టెలిఫోన్ సేవా సౌకర్యానికి ఫోన్ చేయండి

IN ANY EMERGENCY
DIAL
100
TELANGANA POLICE
www.tspolice.gov.in
@ Telangana State Police

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ



Free

# తేనెపలుకులు - 1

# తెలుగు వాచకం

## ఒకటో తరగతి

(ఇతర మాధ్యమాలవారి కోసం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాదు

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ

SCERT TELANGANA

పిల్లలూ!

కింది బొమ్మలు చూడండి. పాఠంలో అవి ఉన్నచోట సూచించిన విధంగా చేయండి.



వినండి - మాట్లాడండి



చదువండి



రాయండి



సృజనాత్మకత

## బొమ్మలు చూసి కథ చెప్పండి.

1



2



3



4



SCERT TELANGANA



# తేనెపలుకులు - I

## తెలుగు వాచకం (ఇతర మాధ్యమాలవారి కోసం)

## ఒకటో తరగతి

### సంపాదకమండలి

**డా॥ నందిని సిధారెడ్డి,** అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ, హైదరాబాద్.

**ఆచార్య ఎస్.వి.సత్యనారాయణ,** ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**శ్రీ దేశపతి శ్రీనివాస్,** ప్రత్యేకాధికారి, ముఖ్యమంత్రి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ.

**ఆచార్య బన్న అయిలయ్య,** ప్రధానాచార్యులు, ఆర్ట్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ జిల్లా.

**డా॥ దహగాం సాంబమూర్తి,** విశ్రాంత ప్రధానాచార్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయవిద్య కళాశాల, వరంగల్.

### సమన్వయం, విషయనిపుణులు

**డా॥ ఎం.రమాదేవి**
ఉపన్యాసకురాలు,
భాషావిభాగం, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్, తెలంగాణ.

**సువర్ణ వినాయక్,**
ప్రధానోపాధ్యాయుడు, తెలుగు పాఠ్యపుస్తకాల కో-ఆర్డినేటర్,
ప్రా.పా., కన్నాల, మంథని (మం),
పెద్దపల్లి జిల్లా.

**చిత్రాలు :**
1) **కూరెళ్ల శ్రీనివాస్,** ప్రధానోపాధ్యాయుడు, జి.ప.ఉ.పా. కుర్మేడు, నల్లగొండ జిల్లా.
2) **ఉత్తమ్,** చిత్రకారుడు, కార్టూనిస్టు, స్టార్ ఫీచర్స్, హైదరాబాద్.

### పాఠ్యపుస్తక ప్రచురణ సమితి

**బి. శేషుకుమారి**
సంచాలకులు,
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ,
తెలంగాణ, హైదరాబాద్.

**పి.వి.శ్రీహరి**
అదనపు సంచాలకులు,
సమగ్ర శిక్షా అభియాన్,
తెలంగాణ, హైదరాబాద్.

**ఎస్. వెంకటేశ్వర శర్మ**
సంచాలకులు,
ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణాలయం
తెలంగాణ, హైదరాబాద్.

విద్యవల్ల ఎదగాలి
వినయంతో మెలగాలి

చట్టాలను గౌరవించాలి
హక్కులను పొందాలి

"నా తెలంగాణ కోటి రత్నాల వీణ"

**తెలంగాణ ప్రభుత్వ ప్రచురణ, హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22





SCERT TELANGANA

**© Government of Telangana, Hyderabad**

*First Published 2018*
*New Impressions 2019, 2020, 2021*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Director of School Education, Hyderabad, Telangana.

This Book has been printed on 70 G.S.M. Maplitho
Title Page 200 G.S.M. White Art Card

**తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22**

*Printed in India*
at the Telangana Govt.Text Book Press,
Mint Compound, Hyderabad,
Telangana.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA



# ముందుమాట

ప్రజల ఆకాంక్షలకనుగుణంగా తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఆవిర్భవించింది. మన సంస్కృతి, మన సాహిత్యం , మన చరిత్ర, మన వైభవం గురించి పిల్లలు తెలుసుకోవలసిన అవసరం ఉన్నది. తెలుగు ప్రజల భాష. ప్రజల దైనందిన వ్యవహారాల్లో తెలుగు భాషావినియోగం తప్పనిసరి. తెలంగాణలో నివసిస్తున్నవారందరూ తెలుగు భాషలో పట్టు సాధించాలి. తెలంగాణలో తెలుగు మాతృభాషగా కలిగినవారితోపాటు ఉర్దూ, కన్నడం, మరాఠి, గుజరాతీ, తమిళంతో పాటు ఎన్నో గిరిజన భాషలు మాతృభాషగాగల వారు నివసిస్తున్నారు. వీరందరూ తెలుగును తప్పనిసరిగా నేర్చుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం తెలుగును తప్పనిసరి బోధనాంశంగా నేర్పాలని 2018 మార్చిలో చట్టాన్ని చేసింది. 2018–19 విద్యా సంవత్సరం నుండి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో తెలుగును విధిగా బోధించడం కోసం ఇతర మాధ్యమాలకు చెందిన, ఇతర మాతృభాషల విద్యార్థులను దృష్టిలోపెట్టుకొని సరళమైన తెలుగువాచకాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం ఈ వాచకం రూపొందింది.

పిల్లలందరికీ జన్మతః భాషను నేర్చుకునే సామర్థ్యం ఉన్నదని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా నిరూపించారు. ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ భాషలను నేర్చుకొని వినియోగించే సామర్థ్యం పిల్లలందరికీ ఉంది. ఏ భాషకైనా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉన్నా, తమ పరిసరాలలో అర్థవంతమైన, సందర్భోచిత సన్నివేశాలలో భాగస్వాములైన పిల్లలు తమకున్న భాషాసామర్థ్యాన్ని వినియోగించుకుని, పిల్లలందరూ భాష(ల)ను అత్యంతసహజంగా, సులువుగా ఆయా భాషల్లో తమ భాషా వ్యవహారాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రాథమిక స్థాయిలో పిల్లలు వారి వారి మాతృభాషా సామర్థ్యాలతో పాఠశాలల్లోకి ప్రవేశిస్తున్నారు. వీరికి మొదట తెలుగు భాషను పరిచయం చేయాలి, అనగా విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం నేర్పాల్సి ఉంటుంది. ఆ తదుపరి చదువడం, రాయడం నేర్పాల్సి ఉంటుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని 'తేనెపలుకులు–1' అనే పేరుతో ఒకటో తరగతికి ఈ పాఠ్యపుస్తకాన్ని రాష్ట్ర విద్యాపరిశోధన, శిక్షణాసంస్థ రూపొందించింది. ఈ వాచకంలో నాలుగు విభాగాలున్నాయి. మొదటి విభాగంలో పిల్లలు విని ఆనందించడానికి 'అమ్మ', 'నాన్న', 'మంచి అలవాట్లు', 'బడి' గురించి అభినయ గేయాలున్నాయి. రెండో విభాగంలో పిల్లలు మాట్లాడడానికి వీలుగా దైనందిన జీవితానికి చెందిన సన్నివేశ చిత్రాలున్నాయి. వీటి ద్వారా పిల్లలతో తమ గురించి, కుటుంబం గురించి, పండ్లు, పూలు, కూరగాయలు, తినుబండారాలు, పక్షులు, జంతువులు, ఇంట్లో వస్తువులు, బడిలో వస్తువులు మొదలగువాటి గురించి మాట్లాడించవచ్చు. మూడో విభాగంలో పిల్లలు చదువడం అభ్యాసం చేయించడానికి చిత్రాలు–పదాలు, వర్ణమాల, సరళపదాలున్నాయి. నాలుగో విభాగంలో పిల్లలు అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి సన్నివేశ చిత్రాలతోకూడిన అభినయ గేయాలున్నాయి. ప్రతి పాఠంలో భాషా సామర్థ్యాలను, ఆశిస్తున్న అభ్యసన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని అభ్యాసాలను చేర్చారు. ఇది వాచకంగా, అభ్యాస పుస్తకంగా కూడా ఉపయోగపడుతుంది.

ఒకటో తరగతి పూర్తయ్యేసరికి విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాల జాబితా ఈ వాచకం ప్రారంభంలో ఉంది. ఇది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మార్గదర్శిగా ఉంటుంది. ఉపాధ్యాయులు ఈ వాచకాన్ని అర్థవంతంగా, సమర్థంగా ఉపయోగించడానికి వీలుగా 'ఉపాధ్యాయులకు సూచనలు' ఉన్నాయి. ఒకటో తరగతిలో తెలుగునేర్చుకునే పిల్లలు సంవత్సరాంతానికి తెలుగును విని అర్థం చేసుకోవడం, మాట్లాడడం, సరళపదాలు చదువడం, రాయడం వంటివి చేయగలగాలి. వీటిని సాధించడానికి ప్రతి పాఠంలోను వినడం, మాట్లాడడం, చదువడం, రాయడం, సృజనాత్మకత అనే పేర్లతో అభ్యాసాలు ఉన్నాయి.

మాతృభాషను బోధించుటకన్నా పిల్లలకు ద్వితీయభాష నేర్పడంలో ఉపాధ్యాయుల బాధ్యత మరింత ఎక్కువ. కాబట్టి తప్పనిసరిగా పిల్లలచేత మాట్లాడించడం, అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని వినియోగించి వీలైనంతమేరకు వాళ్ల మాతృభాషతో అన్వయిస్తూ అర్థమయ్యేట్లు, స్వేచ్ఛగా మాట్లాడే భాషావాతావరణాన్ని కల్పించాలి. అందుబాటులోని బాలసాహిత్యాన్ని పిల్లలచేత చదివించాలి.

ఈ పాఠ్యపుస్తక రూపకల్పనకోసం దిశా నిర్దేశం చేసిన గౌరవ ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామాత్యులు **శ్రీ కడియం శ్రీహరి** గారికి, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి **శ్రీమతి రంజీవ్ ఆర్. ఆచార్య** గారికి, సంపాదకమండలి సభ్యులకు ధన్యవాదాలు. దీని రూపకల్పనలో విషయనిపుణులుగా సేవలందించిన భాషావిభాగ ఉపన్యాసకురాలు డా॥ ఎం.రమాదేవి గారికి, కో–ఆర్డినేటర్ శ్రీ సువర్ణ వినాయక్ ప్రధానోపాధ్యాయులు గారికి, పాల్గొన్న ఉపాధ్యాయులు, చిత్రకారులు, డి.టి.పి., లేఔట్ చేసిన వారికి అభినందనలు. ఈ పాఠ్యపుస్తకం భవిష్యత్ అభ్యసనానికి అవసరమైన పాటవాన్ని, సామర్థ్యాలను పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం.

తేది : 02-06-2018
స్థలం : హైదరాబాద్.

సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణాసంస్థ, తెలంగాణ, హైదరాబాద్.

తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



SCERT TELANGANA



# ఉపాధ్యాయులకు సూచనలు

- ❖ ఈ వాచకాన్ని బోధించడానికి ముందు ఉపాధ్యాయులకు సూచనల ఆధారంగా సాధించాల్సిన సామర్థ్యాలను, అభ్యసనా ఫలితాలను చదివి అర్థం చేసుకోవాలి. పాఠాలను పరిశీలించి ప్రణాళిక రూపొందించుకొని బోధన ప్రారంభించాలి.
- ❖ ఈ పాఠ్యపుస్తకంలో నాలుగు విభాగాలున్నవి. మొదటి విభాగంలో పిల్లలకు తెలుగు భాషను పరిచయం చేయడానికి వీలుగా 'పాడుదాం' పేరుతో అభినయ గేయాలున్నవి. వీటిని పిల్లలతో పాడించాలి, అభినయం చేయించాలి. వాటిలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా మాట్లాడించాలి. ఈ విభాగానికి 10 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్ మాసంలో వీటిని బోధించాలి.
- ❖ రెండవ విభాగంలో పిల్లలతో మాట్లాడించడం కోసం 'మాట్లాడుదాం' అనే పేరుతో ఆరు సన్నివేశ చిత్రాలు ఉన్నవి. ఒక్కొక్క సన్నివేశ చిత్రంలో ఇచ్చిన ప్రశ్నల ఆధారంగా పిల్లలతో మాట్లాడించాలి. వీటిని బోధించడానికి 15 పీరియళ్ళు అవసరమౌతాయి. జూన్, జూలై మాసాల్లో వీటిని బోధించాలి. ఇవి పూర్తయ్యేసరికి పిల్లలు తమ గురించి, తమ కుటుంబం, కుటుంబ సభ్యుల గురించి, తినుబండారాలు / ఆహార పదార్థాలు, పండ్లు, పూలు, కూరగాయలు, పక్షులు, జంతువులు, ఇంటిలోని వస్తువులు, బడి, బడిలోని వస్తువులు మొదలగువాటి గురించి చెప్పగలగాలి.
- ❖ మూడవ విభాగం పిల్లలకు చదువడాన్ని పరిచయం చేయడానికి ఉద్దేశించినది. ఇందుకోసం 'చదువుదాం' పేరుతో బొమ్మలు-పదాలు, వర్ణమాల, పదాల జాబితాను ఇచ్చారు. వీటిని బోధించడానికి 15 పీరియళ్ళు అవసరమౌతాయి. జూలై మాసంలో వీటిని బోధించాలి. ఇందుకోసం తప్పనిసరిగా వర్ణమాల, అక్షరాలు, పదాల కార్డులను, పదజాల పట్టికలను రూపొందించుకొని పిల్లలకు భాషాక్రీడలు, కృత్యాల ద్వారా అభ్యాసం కల్పించాలి. ఇది పూర్తయ్యేసరికి పిల్లలు వర్ణమాలలోని అక్షరాలను, సరళ పదాలను చదువగలగాలి. ఆ తరువాతనే నాలుగవ విభాగాన్ని బోధించాలి.
- ❖ నాలుగవ విభాగం పిల్లలు అర్థవంతంగా చదువడం, రాయడం నేర్చుకోవడానికి ఉద్దేశించినది. దీంట్లో 16 పాఠాలున్నవి. ఇందుకోసం సరళ పదాలను రూపొందించడానికి వీలుగా దృశ్యాలతో కూడిన కీలక పదాలను ఎంపికచేసి పాఠాలుగా పొందుపరిచారు. వీటిని బోధించడానికి 80 పీరియళ్ళు అవసరమౌతాయి. వీటిని ఆగష్టు మాసం నుండి ఫిబ్రవరి మాసాంతం వరకు బోధించాలి. ఒక్కొక్క పాఠానికి సగటున 5 పీరియళ్ళు వినియోగించుకోవచ్చు.
- ❖ మొదటి పీరియళ్ళో బొమ్మ గురించి మాట్లాడించడం. గేయాన్ని అభినయంతో పాడించడం నేర్పాలి. గేయాన్ని చార్టుపై రాసి ప్రదర్శించాలి. ప్రొజెక్టర్ ఉంటే దాని ద్వారా చూపించవచ్చు.
- ❖ రెండవ పీరియళ్ళో గేయంలోని కీలక పదాన్ని, కీలక పదంలోని అక్షరాలను గుర్తింపచేయాలి. ఇందుకోసం గేయంతోపాటు, కీలక పదం, కీలక పదంలోని అక్షరాలకు చెందిన పదాల కార్డులు (ఫ్లాష్ కార్డులు) వినియోగించాలి. 'వినడం-మాట్లాడడం'లోని ప్రశ్నల ద్వారా పిల్లల్ని మాట్లాడించాలి. అదనపు ప్రశ్నలు కూడా అడగాలి.
- ❖ మూడవ పీరియళ్ళో చదువడం అభ్యాసాలను నల్లబల్లను ఉపయోగించి నేర్పాలి. ఆ తదుపరి పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను చేయించాలి. ఈ పీరియళ్ళో తప్పనిసరిగా వర్ణమాలను వినియోగించాలి. ఈ పాఠంలో గుర్తించిన కీలక పదంలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తింపచేయాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

❖ నాలుగవ పీరియడ్లో రాయడం అభ్యాసాలు చేయించాలి. వీటిని నేర్పడానికి నల్లబల్లను ఉపయోగించాలి. రెండు గీతల మధ్యలో ఎలా రాయాలో పిల్లలకు నల్లబల్లపై రాసి చూపించాలి. విద్యార్థులను నల్లబల్లపై రాయమనాలి. ఆ తరువాత చుక్కలు కలుపుతూ రాయడం, అభ్యాసాలలో వ్యక్తిగతంగా రాయడం నేర్పాలి.

❖ ఐదవ పీరియడ్లో సృజనాత్మక అభ్యాసాన్ని చేయించాలి. ఐతే రెండవ రోజు నుండి మొదటి ఐదు నిమిషాలు పిల్లలతో మాట్లాడించడం, గేయాన్ని పాడించి అభినయం చేయించిన తరువాతనే అభ్యాసాలను ప్రారంభించాలి.

❖ ఈ పాఠ్యపుస్తకాన్ని ఉపయోగించడం ద్వారా విద్యాసంవత్సరాంతానికి సాధించాల్సిన సామర్థ్యాల జాబితా పాఠ్యపుస్తకంలో (viii) పేజీలో ఉంది. వీటిని పిల్లలు సాధించేలా చూడాలి.

❖ ప్రారంభంలో పిల్లలు వారి మాతృభాషలో మాట్లాడుతారు. ఐతే మనం వాటిని తెలుగు భాషలో ఏమంటారో పరిచయం చేయాలి. సాధారణంగా పిల్లలు పదాలతో ప్రారంభించి క్రమంగా వాక్యాలను మాట్లాడడానికి అలవాటుపడతారు. పిల్లలు ఇలా మాట్లాడేటప్పుడు దోషాలను ఎత్తిచూపకూడదు. వారి భాషతో పోల్చి తెలుగులో ఎలా మాట్లాడాలో అర్థం చేయించాలి.

❖ తెలుగు పాఠ్యపుస్తకంతోపాటు తప్పనిసరిగా పిల్లలదగ్గర ఒక నోటు పుస్తకం కూడా ఉండాలి. ప్రతి రోజూ పిల్లలతో పదాలు రాయించాలి. ఉక్తలేఖనం చేయించాలి.

❖ నిత్యజీవితంలో వినియోగించే పదాల ఆధారంగా చదువడం, రాయడంకోసం అభ్యాసాలున్నాయి. తెలిసిన పదాలలోని అక్షరాలతోనే నూతన పదాలను చదివించడం, రాయించడానికి అభ్యాసాలు ఉన్నాయి.

❖ పాఠాలను బోధించేప్పుడు పిల్లలతో వీలైనన్ని పదాలు, వాక్యాలు చెప్పించాలి. వాటిని నల్లబల్లపై రాసి చదివించాలి.

❖ ఉపాధ్యాయులు ప్రణాళికబద్ధంగా బోధించాలి. ప్రతి పాఠానికి కింది విధంగా పాఠ్యప్రణాళిక రాయాలి.

1. పాఠంపేరు, 2. అవసరమైన పీరియడ్ల సంఖ్య, 3. సాధించాల్సిన సామార్థ్యాలు, 4. పీరియడ్ల వారీ విభజన

| పీరియడ్ సంఖ్య | బోధనాంశం | బోధనా వ్యూహం | సామగ్రి / వివరాలు | మూల్యాంకనం |
|---|---|---|---|---|
| | | | | |

5. ఉపాధ్యాయుని తయారీ, అదనపు సమాచారసేకరణ, 6. ఉపాధ్యాయుల ప్రతిస్పందనలు

❖ నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాలు ఉన్నాయి. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలుగా నిర్వహిస్తారు.

❖ మొదటి నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని మౌఖికంగా అనగా వినడం, మాట్లాడడం, వర్ణమాల, సరళ పదాలను చదువడం ఆధారంగా నిర్వహించాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనంలో భాషాసామర్థ్యాలకు చెందిన అభ్యాసాల ఆధారంగా ప్రశ్నలు రూపొందించాలి.

❖ పిల్లలకు తెలుగు భాషపైన పట్టు రావడానికి తప్పనిసరిగా వార్తాపత్రికలు, మేగజైనులు, బాలసాహిత్యం అనగా చిత్ర కథలు, కార్టూన్లు, అభినయ గేయాలు మొదలగువాటిని చదివించాలి. పిల్లలకు చదువడం రాదు అని అనుకోకూడదు. వాటిని మొదట ఉపాధ్యాయులు చదివి వినిపించాలి, అనిపించాలి, ఆ తదుపరి చదువమనాలి.

SCERT TELANGANA

# వందేమాతరం

– బంకించంద్ర ఛటర్జీ

వందేమాతరం, వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం; వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం.

# జాతీయ గీతం

– రవీంద్రనాథ్ ఠాగూర్

జనగణమన అధినాయక జయహే !
భారత భాగ్య విధాతా !
పంజాబ సింధ్ గుజరాత మరాఠా,
ద్రావిడ ఉత్కళ వంగా !
వింధ్య హిమాచల యమునా గంగా,
ఉచ్ఛల జలధి తరంగా !
తవ శుభనామే జాగే !
తవ శుభ ఆశిష మాగే !
గాహే తవ జయ గాథా !
జనగణ మంగళదాయక జయహే !
భారత భాగ్య విధాతా !
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

# ప్రతిజ్ఞ

– పైడిమర్రి వేంకట సుబ్బారావు

భారతదేశం నా మాతృభూమి.
భారతీయులందరూ నా సహోదరులు.
నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను.
సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణం.
దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను.
నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్ని గౌరవిస్తాను.
ప్రతివారితోను మర్యాదగా నడుచుకొంటాను.
జంతువులపట్ల దయతో ఉంటాను.
నా దేశంపట్ల, నా ప్రజలపట్ల, సేవానిరతి కలిగి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.
వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

SCERT TELANGANA



## రూపకల్పనలో పాల్గొన్నవారు

**సువర్ణ వినాయక్,** ప్రధానోపాధ్యాయుడు,
కో-ఆర్డినేటర్, కన్నాల, మంథని, పెద్దపల్లి జిల్లా.

**సంబరాజు రవిప్రకాశ రావు,** ఎస్.జి.టి.,
ప్రా.పా., గోవిందాయిపల్లె తాండ,
కడ్తాల్, రంగారెడ్డి.

**అవుసల భానుప్రకాశ్,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా., లోనికలాన్,
మునిపల్లి మండలం, సంగారెడ్డి

**డా॥ గట్టు త్రివేణి,** భాషోపాధ్యాయిని,
జి.ప.ఉ.పా. చెన్నూరు, మంచిర్యాల.

**డా॥ ఎస్. విజయభాస్కర్,** టి.పి.,
జి.హెచ్.ఎస్., చాంద్రాయణగుట్ట,
హైదరాబాద్.

**పల్లి మాధవి,** టి.పి.,
భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్స్,
ఆత్మకూరి రామారావు పాఠశాల, హైదరాబాద్.

**ఎస్. జ్యోతి,** టి.పి.,
జి.హెచ్.ఎస్.టి.డి. సింగ్,
బాబానగర్, హైదరాబాద్.

**కె.కె.వెంకటశర్మ,** టి.పి.,
జి.హెచ్.ఎస్., మొఘల్‌పుర నెం-1,
హైదరాబాద్.

**సనా ఫాతిమా,** టి.పి.,
యం.ఎస్.క్రియేటివ్ పాఠశాల,
హైదరాబాద్.

**గాజుల రవీందర్,** స్కూ.అ.,
జి.హెచ్.ఎస్, కార్ఖానగడ్డ, కరీంనగర్

**వొజ్జల శరత్‌బాబు,** స్కూ.అ.,
ప్ర.ఉ.పా., రాజ్‌భవన్,
సోమాజిగూడ, హైదరాబాద్.

**పల్లెర్ల రామమోహనరావు,** స్కూ.అ.,
జి.ప.ఉ.పా. వేముల,
మూసాపేట, మహబూబ్‌నగర్.

**చక్రవర్తుల శ్రీనివాస్,** టి.పి.,
జడ్.పి.హెచ్.ఎస్., చర్లపల్లి,
వరంగల్ రూరల్.

**ఎల్.ఎం.ప్రసాద్,** తె.ప.,
సి.పి.ఎల్. అంబర్‌పేట్, హైదరాబాద్.

**కోట సుకన్య,** ఎస్.జి.టి.,
జి.పి.ఎస్, జవహర్‌నగర్,
ముషీరాబాద్, హైదరాబాద్.

**వురిమళ్ల సునంద,** స్కూ.అ.,
కె.వి.ఎమ్.జడ్.పి.ఎస్.ఎస్., ఆళ్ళపాడు,
బోనకల్, ఖమ్మం.

**పసుల ప్రతాప్,** ఎస్.జి.టి.,
ఎం.పి.పి.ఎస్. గిమ్మ, జైనథ్,
ఆదిలాబాద్.

**కె. ఉపేందర్ రావు,** ఎస్.జి.టి.,
యం.పి.పి.ఎస్., పీర్యాతాండ,
తుర్కపల్లి, యాదాద్రి భువనగిరి.

---

**డి.టి.పి., లే ఔటు & డిజైనింగ్ : ప్రతిమ పాతూరి,** హైదరాబాద్.

SCERT TELANGANA







## ఈ పాఠ్యపుస్తకం ద్వారా పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాలు

### I. విని అర్థం చేసుకోవడం, స్వేచ్ఛగా మాట్లాడడం

- తరగతి గది, నిత్య వ్యవహారాలకు సంబంధించిన సూచనలు, ప్రశ్నలు విని అర్థం చేసుకోవాలి.
- పరిచిత అంశాలకు చెందిన అభినయ గేయాలు విని అర్థం చేసుకోవాలి.
- ఇంట్లోని, బడిలోని వస్తువుల పేర్లను చెప్పగలగాలి. వాటి గురించి మాట్లాడాలి.
- తమ గురించి, తమ కుటుంబ సభ్యుల గురించి, వారు చేసే పనుల గురించి, ఇంట్లోని వస్తువుల గురించి చెప్పగలగాలి.
- రోజూ చూసే పండ్లు, పూలు, కూరగాయలు మొదలగువాటి పేర్లు, వాటి గురించి చెప్పగలగాలి.
- పక్షులు, జంతువుల పేర్లను చెప్పగలగాలి. వాటి గురించి మాట్లాడగలగాలి.
- తినుబండారాలు / ఆహార పదార్థాల పేర్లను చెప్పగలగాలి. వాటి గురించి మాట్లాడగలగాలి.
- హ్రస్వాలు-దీర్ఘాలు; అల్ప మహాప్రాణాల మధ్య ధ్వని భేదాన్ని గుర్తించాలి.
- వర్ణమాలలోని అక్షరాలను, వీటితో ఏర్పడే సరళ పదాలను, నేర్చుకున్న పదాలు / మాటలు, వాక్యాలను స్పష్టంగా ఉచ్చరించాలి.

### II. ధారాళంగా చదువడం, అర్థం చేసుకొని చెప్పడం

- వర్ణమాలలోని అక్షరాలను విడిగాను, పదాలలోను గుర్తించాలి. స్పష్టోచ్చారణతో చదువాలి.
- సరళ పదాలు ధారాళంగా చదువగలగాలి.
- స్పష్టోచ్చారణతో సరళపదాలు దోషరహితంగా చదువగలగాలి.

### III. రాయడం.

- వర్ణమాలలోని అక్షరాలను అందంగా / సౌష్టవంగా రాయాలి.
- పదాలను, వాక్యాలను చూసి అందంగా రాయగలగాలి.
- సరళ పదాలు తప్పులు లేకుండా అందంగా రాయాలి.

### IV. సృజనాత్మకత.

- పరిచిత బొమ్మలను గీసి, వాటికి రంగులు వేయాలి.
- పరిచిత అభినయ గేయాలకు అభినయం చేయాలి.
- బొమ్మల ఆధారంగా సంభాషణలు చేయగలగాలి.
- ఇచ్చిన అంశం ఆధారంగా అనగా పరిచితమైన సన్నివేశానికి అభినయం చేయగలగాలి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22





# విషయ సూచిక


| క్ర.సం. | పాఠం పేరు | నేర్చుకోవాల్సినవి | పీరియళ్ళు | మాసం | పుట |
|---|---|---|---|---|---|
| I. | **పాడుదాం** | | | | |
| | 1) అమ్మ | అభినయంతో పాడడం వినడం,అర్థం చేసుకోవడం | 10 | జూన్ | 2 |
| | 2) నాన్న | | | | 3 |
| | 3) మంచి అలవాట్లు | | | | 4 |
| | 4) బడికి పోదాం | | | | 5 |
| II. | **మాట్లాడుదాం** | | | | |
| | 1) ఇల్లు | వినడం,అర్థం చేసుకోవడం, మాట్లాడడం | 15 | జూన్, జూలై | 6 |
| | 2) తోట | | | | 8 |
| | 3) అంగడి | | | | 10 |
| | 4) వంటలు | | | | 12 |
| | 5) జంతుప్రదర్శనశాల | | | | 14 |
| | 6) బడి | | | | 16 |
| III. | **చదువుదాం** | | | | |
| | 1) బొమ్మలు-పదాలు | వర్ణమాల,పదాలు చదువడం, అక్షరాలు గుర్తించడం | 15 | జూలై | 18 |
| | 2) వర్ణమాల | | | | 20 |
| | 3) పదాలు | | | | 21 |
| IV. | **చదువడం - రాయడం** | | | | |
| | 1) పలక (ప, ల, క) | పాఠంలోని కీలక పదంలోని అక్షరాలు, పదాలు చదువడం, రాయడం | 5 | ఆగష్టు | 23 |
| | 2) తబల (బ, త) | | 5 | ఆగష్టు | 26 |
| | 3) అరక (అ, ర) | | 5 | ఆగష్టు | 29 |
| | 4) ఈత (ఈ) | | 5 | సెప్టెంబర్ | 32 |
| | 5) సవరం (స, వ) | | 5 | సెప్టెంబర్ | 35 |
| | 6) ఊయల (ఊ, య) | | 5 | అక్టోబర్ | 38 |
| | 7) శనగ (శ, న, గ) | | 5 | అక్టోబర్ | 41 |
| | 8) ఆట (ఆ, ట) | | 5 | నవంబర్ | 44 |
| | 9) చదరంగం (చ, ద, ర) | | 5 | నవంబర్ | 47 |
| | 10) ఉమ జడ (ఉ, మ, జ, డ) | | 5 | నవంబర్ | 50 |
| | 11) ఇటుక (ఇ) | | 5 | డిసెంబర్ | 53 |
| | 12) ఎలుక - ఏనుగు (ఎ, ఏ, ఐ) | | 5 | డిసెంబర్ | 56 |
| | 13) ఒకటి, ఓడ, ఔషధం (ఒ, ఓ, ఔ) | | 5 | జనవరి | 59 |
| | 14) ఖ, ఛ, ఠ, థ, ఫ | | 5 | జనవరి | 62 |
| | 15) ఘ, ఝ, ఢ, ధ, భ | | 5 | ఫిబ్రవరి | 65 |
| | 16) హ, ళ, క్ష, ఙ, ఞ | | 5 | ఫిబ్రవరి | 68 |


SCERT TELANGANA



# I. పాడుదాం

## 1) అమ్మ

అమ్మా! అమ్మా! మా అమ్మ
చల్లని మనసు నీదమ్మా
చందమామను చూపిస్తావు
గోరుముద్దలు తినిపిస్తావు
బుడిబుడి నడకలు నడిపిస్తావు
కమ్మని కథలను వినిపిస్తావు
మాటలు ఎన్నో నేర్పిస్తావు
పాటలు ఎన్నో పాడిస్తావు


**మాట్లాడండి :-**
1) మీ అమ్మ పేరేమిటి?
2) మీ అమ్మ అంటే ఎందుకిష్టం?
3) మీ అమ్మ ఏం చేస్తుంది?



SCERT TELANGANA

# 2) నాన్న

నాన్నంటే నాకిష్టం
నేనంటే తనకిష్టం
ఆటలెన్నో ఆడిస్తాడు
బొమ్మలెన్నో తెచ్చిస్తాడు
చేయిపట్టుకొని నడిపిస్తాడు
బుద్ధులెన్నో నేర్పిస్తాడు
నాన్నంటే నాకిష్టం
నేనంటే తనకిష్టం




**మాట్లాడండి :-**

1) మీ నాన్న పేరు ఏమిటి?
2) మీ నాన్న ఏం చేస్తాడు?
3) మీ నాన్న అంటే నీకు ఎందుకిష్టం?

SCERT TELANGANA

# 3) మంచి అలవాట్లు



పొద్దున మనమూ లేవాలి
పళ్లను బాగా తోమాలి
చక్కగ స్నానం చేయాలి
ఉతికిన బట్టలు కట్టాలి
వేళకు బడికి పోవాలి
చదువులు బాగా చదువాలి
ఆటలు బాగా ఆడాలి
కలసి మెలసి ఉండాలి

**మాట్లాడండి :-**

1) నీవు రోజూ లేవగానే ఏం చేస్తావు?
2) ఏఏ ఆటలు ఆడుతావు?
3) ఎవరితో ఆడతావు?


SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# 4)బడికి పోదాం!

పోదాం పోదాం మన బడికి
రోజూ పోదాం మన బడికి
చదువుల కోసం మన బడికి
ఆటల కోసం మన బడికి
పాటల కోసం మన బడికి
కమ్మని కథలకు మన బడికి
బొమ్మలు గీయగ మన బడికి
నలుగురు మెచ్చగ మన బడికి
పోదాం పోదాం మన బడికి
రోజూ పోదాం మన బడికి





**మాట్లాడండి :-**

1) మీ బడి పేరేమిటి?
2) మీ బళ్ళో ఏమేమి ఉన్నవి?
3) బడికి ఎందుకు పోవాలి?

SCERT TELANGANA

# 1) ఇల్లు




1) బొమ్మలో ఎవరెవరు ఉన్నారు?
2) వారు ఏం చేస్తున్నారు?
3) మీ ఇంట్లో ఎవరెవరు ఉంటారు?
4) బొమ్మలో ఏయే వస్తువులున్నవి?
5) మీ ఇంట్లో ఏయే వస్తువులు ఉన్నవి?

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

# II. మాట్లాడుదాం




SCERT TELANGANA

# 2) తోట



1) తోటలో ఏమేమి ఉన్నవి?
2) మీకు తెల్సిన కొన్ని పండ్ల పేర్లు చెప్పండి.
3) మీకు తెల్సిన పూల పేర్లు చెప్పండి.
4) తోటకు వెళితే మీరు ఏం చేస్తారు?



# 3) అంగడి



1) బొమ్మలో ఎవరెవరు ఏమేం చేస్తున్నారు?
2) అంగడిలో ఏమేమి ఉన్నవి?
3) నీవు చూసిన అంగడిలో ఏమేమి ఉన్నవి?
4) అంగడిలో ఇంకా ఏమేమి దొరుకుతవి?
5) మీకు తెల్సిన కూరగాయల పేర్లు చెప్పండి.

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



SCERT TELANGANA

# 4) వంటలు


1) బొమ్మలోని వారు ఏం చేస్తున్నారు?
2) ఏమేమి వండారు? ఏమి వండుతుండవచ్చు?
3) మీరు ఏమేమి తింటారు?
4) నీకు ఏవి తినడమంటే బాగా ఇష్టం?
5) మీ అమ్మ ఏమేమి వండుతుంది?



SCERT TELANGANA



# 5) జంతు ప్రదర్శనశాల





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



1) బొమ్మలో ఏఏ జంతువులు ఉన్నవి?

2) ఏయే పక్షులు కనిపిస్తున్నవి?


3) మీకు తెల్సిన మరికొన్ని జంతువుల పేర్లు చెప్పండి.

4) మీకు తెల్సిన మరికొన్ని పక్షుల పేర్లు చెప్పండి.

5) నీవు ఎప్పుడైనా 'జూ'కు వెళ్ళావా? అక్కడ ఏమేం చూశావు?

SCERT TELANGANA

# 6) బడి




1) పిల్లలందరూ ఎక్కడ ఉన్నారు?
2) బొమ్మలోని పిల్లలు ఏం చేస్తున్నారు?
3) తరగతి గదిలో ఏమేమి ఉన్నవి?
4) మీ తరగతిలో ఏమేం ఉన్నవి?
5) మీరు మీ టీచర్‌తో ఏమి మాట్లాడుతారు?
6) మీ బడిలో మీకు ఏవంటే ఇష్టం?


తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22




SCERT TELANGANA

# III. చదువుదాం 1. బొమ్మలు-పదాలు

కింది బొమ్మలు చూడండి. వాటి పేర్లు చెప్పండి. చదవండి. ఇంతకు ముందు


పలక


తబల


అరక



ఈత



సవరం


ఊయల



శనగ


ఆట


చదరంగం


ఉమ జడ


ఇటుక


ఎలుక-ఏనుగు


ఒకటి


ఓడ



ఔషధం

SCERT TELANGANA

బొమ్మల్లో వీటిలో ఏవి ఉన్నవో వెతకండి. ఈ బొమ్మల గురించి మాట్లాడండి.



శంఖం


పింఛం


కంఠం


రథం


ఫలం


మేఘం


ఝషం


ఢంక


ధనం


భజన


హంస


తాళం



అక్షరం


వీణ


ఱంపం

SCERT TELANGANA

# 2. వర్ణమాల

కింది వర్ణమాలను చూడండి. అక్షరాలను చదువండి.

**అచ్చులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ఏ | ఐ | ఒ | ఓ | ఔ | ఁ | ం | ః | |

**హల్లులు**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | గ | ఘ | ఙ | | | | | | |
| చ | ౘ | ఛ | జ | ౙ | ఝ | ఞ | | | | |
| ట | ఠ | డ | ఢ | ణ | | | | | | |
| త | థ | ద | ధ | న | | | | | | |
| ప | ఫ | బ | భ | మ | | | | | | |
| య | ర | ల | వ | శ | ష | స | హ | ళ | క్ష | ఱ |

- ముందు పాఠంలోని బొమ్మలు పదాలలోని అక్షరాలను వర్ణమాలలో చూపండి.
  ఉదా : 'పలక'లో ప, ల, క వర్ణమాలలో ఎక్కడ ఉన్నవి?

SCERT TELANGANA

# 3. పదాలు

కింది పదాలను చదువండి. వీటి అక్షరాలను వర్ణమాలలో చూపండి.

| | | | |
|---|---|---|---|
| అల | ఎద | కళ | జలం |
| అర | ఏక | కథ | ఝషం |
| ఆట | ఏల | ఖరం | ఝర |
| ఆన | ఐన | ఖగం | టంకం |
| ఇల | ఒర | గద | ఠవర |
| ఇక | ఒక | గంప | డంబం |
| ఈగ | ఓడ | ఘటం | ఢంక |
| ఈల | ఓర | ఘనం | తబల |
| ఉమ | ఔర | చదరం | తడక |
| ఉష | ఔదల | చలం | దవడ |
| ఊడ | అంబ | ఛందం | దండ |
| ఊట | అండ | జడ | ధనం |
| ఎర | కల | జత | ధర |

SCERT TELANGANA





| | | | |
|---|---|---|---|
| నగ | యవన | సంత | తళతళ |
| నవల | రథం | హలం | పాపజడ |
| పడవ | రజతం | హంస | కరకర |
| పలక | లవణం | కళ | లబలబ |
| ఫలం | లవంగం | క్షమ | దబదబ |
| బలం | వనం | క్షణం | తహతహ |
| బలపం | వరం | ఉమజడ | చకచక |
| భజన | శరం | చదరంగం | గలగల |
| భవనం | శనగ | కలవరం | పకపక |
| మర | షండం | టపటప | తలగడ |
| మంచం | షడంగం | కలకల | మకరందం |
| యమ | సవరం | జలజల | నందనవనం |

అమలపలక ఊడల ఊయల


మనం ఆడగలం మనం చదవగలం

SCERT TELANGANA



# 1. పలక






నల్లనల్లని నా పలక

నాలుగు మూలల నా పలక

అక్షరాలను రాసే పలక

అంకెలు సంఖ్యలు రాసే పలక

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) తరగతిలో పిల్లలు ఏం చేస్తున్నారు?

2) తరగతి గదిలో ఏమేమి ఉన్నాయి?




## చదువడం

1) గేయంలో 'పలక'ను గుర్తించి '◯' చుట్టండి.

2) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలను చదువండి. ఈ అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.




3) 'ప-ల-క' అక్షరాలతో వచ్చే పదాలు చదువండి.




SCERT TELANGANA



## రాయడం

1) అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

| ప | ల | క |
|---|---|---|

2) కింది అక్షరాలను చుక్కలు కలుపుతూ రాయండి. కలిపి చదువండి. రాయండి.


| ప | ల | క |
|---|---|---|

పలక



## సృజనాత్మకత


1) కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. రంగులు వేయండి.



SCERT TELANGANA

# 2. తబల





ఆటకు **తబల**

పాటకు **తబల**

దేవుని గుడిలో

భజనకు **తబల**

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠంలోని బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?

2) మీకు తెలిసిన వాద్యాల పేర్లు చెప్పండి. మీకు ఏ వాద్యమంటే ఇష్టం?




## చదువడం

1) గేయంలో "తబల" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

2) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలు చదువండి.



తబల




3) 'త - బ - ల' అక్షరాలతో వచ్చే పదాలు చదువండి. మరికొన్ని చెప్పండి.

తల

తబల

లత

తలతల

లబలబ

బలబల

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

| | | |
|---|---|---|
| త | బ | ల |

2) చుక్కలు కలుపుతూ రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| త | త | త | | | |
| ల | ల | ల | | | |



## సృజనాత్మకత

1) కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. పేరు రాయండి.




SCERT TELANGANA



# 3. అరక



అరక అరక ఇది మన అరక
ఎద్దులు లాగే చక్కని అరక
పొలమును చదునుగ దున్నే అరక
రైతుకు అండగ ఉండే అరక



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మను చూడండి. ఎవరెవరు ఉన్నారు? వారు ఏంచేస్తున్నారు?

2) పొలంలో ఏమేమి పండిస్తారు?



## చదువడం

1) గేయంలో "అరక" పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

2) కింది బొమ్మను చూడండి. పదాన్ని చదువండి. అక్షరాలను చదువండి. ఈ అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.




3) కింది పదాలు చదువండి. ఈ పదాలలో ఏ అక్షరం ఎన్నిసార్లు వచ్చింది? రాయండి.

| | | |
|---|---|---|
| అల | కలప | కలకల |
| అర | పలక | పలపల |
| కల | కలత | వలవల |
| తల | అలక | లబలబ |
| లత | తబల | కరకర |
| కలక | లకలక | పకపక |

| అ | క | ప | త | ల | బ | ర |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

అ    ర

2) చుక్కలు కలుపుతూ రాయండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ | అ | అ | | | |
| ర | ర | ర | | | |



## సృజనాత్మకత


1) గేయాన్ని అభినయంతో పాడండి.

2) కింది బొమ్మను చూడండి. గీసి, రంగులు వేయండి.



SCERT TELANGANA

# 4. ఈత



చెరువుకు పోదాం చలోచలో

ఈత కొడదాం చలోచలో

పోటీ పడుతూ ఈతలు కొడుతూ

ఒడ్డు చేరుదాం చలోచలో

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మ చూడండి. ఏం జరుగుతున్నదో చెప్పండి.

2) ఈత ఎందుకు నేర్చుకోవాలి?



## చదువడం

1) గేయంలో "ఈత" పదాన్ని గుర్తించండి.

2) కింది బొమ్మలకు తగిన పదాన్ని గుర్తించండి. పదానికి '◯' చుట్టండి.

అ)  ఈల, ఈత, ఈక

ఆ)  ఈల, ఈత, ఈక

ఇ)  ఈత, ఈల, ఈక

3) కింది పదాలను చదువండి. మీరు నేర్చుకున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | |
|---|---|---|
| ఈక | ఈగతల | ఈ పలక |
| ఈల | లత ఈల | ఈదర |
| ఈత | ఈ తబల | తలగడ |

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాన్ని గీతల మధ్య రాయండి. తరువాత చుక్కలు కలుపుతూ రాయండి.

ఈ ఈ

2) కింది పదాలను చూసి రాయండి.


ఈత ఈల ఈక



## సృజనాత్మకత

1) గేయాన్ని అభినయంతో పాడండి.

2) కింది బొమ్మను చూడండి. మీరు గీయండి. రంగులు వేయండి. పేరు రాయండి.



SCERT TELANGANA



# 5. సవరం



అమ్మ సవరం తీసింది

పాపకు సవరం అల్లింది

సవరం జడను చూసుకొని

పాప ఎంతో మురిసింది



SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



## వినండి - మాట్లాడండి

1) సవరం ఎప్పుడెప్పుడు పెట్టుకుంటారు?

2) ఎందుకు పెట్టుకుంటారు?



## చదువడం

1) గేయంలో 'సవరం' పదాన్ని గుర్తించండి.

2) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| ల | త | స | వ | ర | ం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |

1వ అక్షరం ఏమిటి?

2వ అక్షరం ఏమిటి?

3వ అక్షరం ఏమిటి?

2, 1 అక్షరాలు కలిపి చదువండి.

4, 1 అక్షరాలు కలిపి చదువండి.

4, 5, 6 అక్షరాలు కలిపి చదువండి.

5, 3, 6 అక్షరాలు కలిపి చదువండి.

3) ఈ కింది పదాలను చదువండి. వీటిని వర్ణమాలలో గుర్తించండి. ఏ అక్షరం ఎన్ని సార్లు వచ్చిందో రాయండి.

వరస, బస, వస, సరసర, పస, వరం, సంత, రసం,

వసంతం, వంత, సంతకం, ఈల, కరం, సంబరం, వల

| స | వ | ర | ప | ఈ | క | బ | త | ల |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |



SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

స వ ర ం

2) కింది అక్షరాలను చుక్కలు కలుపుతూ రాయండి. కలిపి చదువండి.

స వ రం

3) కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

వసంతం అంబరం కలకల అరక



## సృజనాత్మకత

1) గేయాన్ని అభినయంతో పాడండి.

SCERT TELANGANA



# 6. ఊయల




ఊగే ఊగే ఊయల

పాప ఊగే ఊయల

అమ్మ ఊపే ఊయల

హాయినిచ్చే ఊయల



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మలో ఎవరెవరు ఉన్నారు? ఏం చేస్తున్నారు?

2) ఏయే ఊయలలు ఊగావు? ఎక్కడెక్కడ ఊగావు?



## చదువడం

1) గేయంలో 'ఊయల' పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

2) కింది బొమ్మకు చెందిన పదాన్ని చదువండి. అక్షరాలను చదువండి. ఈ అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.



ఊయల

| ఊ | య | ల |
|---|---|---|

| ఊ | య | ల |
|---|---|---|

3) కింది బొమ్మలకు సరైన పదాలను జతపరచండి.

 అరక

 తబల

 పలక

 ఈత

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి. తరువాత చుక్కలు కలుపుతూ రాయండి.

ఊ ఊ య య


2) కింది పదాలను చూసి రాయండి.

ఊయల ఊత ఊక



## సృజనాత్మకత

1) కింది బొమ్మను చూసి గీయండి, రంగులు వేయండి.



SCERT TELANGANA



# 7. శనగ

అమ్మ అంగడికి వెళ్లింది
శనగలు శానా తెచ్చింది
శనగ గుడాలు చేసింది
చెల్లెకు నాకు పెట్టింది

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మను చూడండి. మాట్లాడండి.

2) శనగలతో ఏమేమి వండుతారు?



## చదువడం

1) గేయంలో 'శనగ' పదాన్ని గుర్తించండి. వాటి కింద గీత గీయండి.

2) కింది పదాలలో సరైన పదాన్ని గుర్తించి దాని కింద గీయండి.

1. గనశ  2. శనగ  3. నగశ  4. శగన

3) కింది పదాలలో ఈ పాఠం పేరును గుర్తించండి.

1. పలక  2. తబల  3. సవరం  4. శనగ

4) కింది పదాలు చదువండి. వాటిలోని అక్షరాలు ఏవి ఎన్ని సార్లు వచ్చాయో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| నగ | శనగ | బలం | రంగం | కలకల |
| కల | పలక | శరం | తరంగం | కంకర |
| ఈగ | అరక | యశం | నగరం | గబగబ |
| ఈల | నలత | తరం | శతకం | లబలబ |
| ఈత | ఊయల | రకం | పయనం | పకపక |
| అర | తబల | గతం | సవరం | గలగల |

| అ | ఈ | ఊ | క | గ | త | న | ప | బ | స | య | ర | ల | వ | శ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | | | | |





తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

SCERT TELANGANA



## రాయడం

**1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.**

శ వ గ

**2) కింది చుక్కలు కలుపుతూ అక్షరాలు రాయండి.**

శ ... వ ... గ ...

**3) బొమ్మను చూసి కింది ఖాళీల్లో సరైన పదాలు రాయండి.**

1. పాప  ఊదింది.
   పాప .................... ఊదింది.

2. పాప 

   పై రాసింది.
   పాప .................... పై రాసింది.

**4) గళ్లలోని అక్షరాలతో పదాలు రాయండి.**

| | | | |
|---|---|---|---|
| న | గ | శ | ర |
| ల | ప | క | త |
| అ | బ | ఈ | వ |
| స | ఊ | య | ం |

1. ____________ 5. ____________
2. ____________ 6. ____________
3. ____________ 7. ____________
4. ____________ 8. ____________



## సృజనాత్మకత

**1) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయించండి.**

SCERT TELANGANA

# 8. ఆట



అందమైన పిల్లలం

ఆటలాడే పిల్లలం

ఆటలతో ఆనందం

ఆటలతో ఆరోగ్యం

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠంలోని బొమ్మను చూసి పిల్లలు ఏమి చేస్తున్నారో చెప్పండి.

2) మీరు ఆడుకునే ఆటల పేర్లు చెప్పండి.



## చదువడం

1) కింది బొమ్మలు చూడండి. బొమ్మకు సరైన పదాన్ని గుర్తించండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ) |  | ఆక | ఆప | ఆట |
| ఆ) |  | కంల | లంక | కలం |
| ఇ) |  | లత | తలం | తల |
| ఈ) |  | లవ | వల | లవం |

2) కింది పదాలు చదువండి. వీటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| ఆశ | ఆన | ఆవ | తడక |
| ఆనందం | ఆశయం | ఆలయం | ఆయన |
| గంట | పటం | ఊట | నటన |
| టపటప | టకటక | ఆనప | అలక |

SCERT TELANGANA



## రాయడం

**1)** కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి. తరువాత చుక్కలు కలుపుతూ రాయండి.

ఆ ఆ ట ట

**2)** కింది పదాలను చూసి రాయండి.

ఆట లత పలక

**3)** కింది పట్టిక ఆధారంగా పదాలు రాయండి.

| | | |
|---|---|---|
| ఆ | న | గం |
| ప | ల | ట |
| టం | ఊ | యం |

1. ______________
2. ______________
3. ______________
4. ______________



## సృజనాత్మకత


**1)** కింది బొమ్మను చూడండి. పిల్లలు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి.



SCERT TELANGANA

# 9. చదరంగం

చదరంగం చదరంగం
తెల్లని గడుల చదరంగం
నల్లని గడుల చదరంగం
ఎత్తులు వేసే చదరంగం
మెదడుకు మేత చదరంగం




SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మలో పిల్లలు ఏం చేస్తున్నారో చెప్పండి.

2) చదరంగం ఆటను వేటితో ఆడుతారు?



## చదువడం

1) గేయంలో 'చదరంగం' పదాన్ని గుర్తించి '◯' తో చుట్టండి.

2) కింది గళ్ళలోని అక్షరాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| చ | ద | రం | గం |
| చ | ద | రం | గం |
| 1 | 2 | 3 | 4 |

1వ అక్షరం ఏమిటి?
2వ అక్షరం ఏమిటి?
3వ అక్షరం ఏమిటి?
4వ అక్షరం ఏమిటి?

3) కింది పదాలు చదువండి.

| | | | |
|---|---|---|---|
| రంగం | చరచర | గంగ | తగరం |
| గరం | గరగర | వరం | శరం |
| చదరం | గరంగరం | వంత | ఊరంత |

4) బొమ్మలకు తగిన పదాన్ని గుర్తించి '◯' చుట్టండి.

అ)  పలక కలప పలక పపక

ఆ)  గంప పంగ పగం గపం

ఇ)  వల లవ లలవ వలవ

SCERT TELANGANA



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి. తరువాత చుక్కలు కలుపుతూ రాయండి.

చ చ ద ద

2) కింది పదాలను చూసి రాయండి.

చదరం చదరంగం చదరంగం ఆట



## సృజనాత్మకత

1) చదరంగం బొమ్మను గీయండి. గడులకు రంగులు నింపండి.

SCERT TELANGANA



# 10. ఉమజడ



నల్లనైన ఉమజడ

అందమైన ఉమజడ

మల్లెపూల మంచిజడ

జడకుచ్చుల ఉమజడ

పొడవైనది ఉమజడ



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మలో ఎవరెవరున్నారు? ఏం చేస్తున్నారు?

2) ఏఏ పూలతో పూలజడలు వేసుకుంటారు? ఎప్పుడెప్పుడు?



## చదువడం

1) కింది పదాలలో పాఠంలోని పదాలను గుర్తించండి. వాటికి '◯' చుట్టండి.

| | | |
|---|---|---|
| ఉమ | ఉడుత | అమల |
| పలక | మల్లె | ఉమజడ |
| కమలం | ఊయల | పూలజడ |

2) కింది పదాలు చదువండి. వాటిలోని అక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

| | | | |
|---|---|---|---|
| జడ | చదరం | ఉమ | తడక |
| సవరం | కలప | నగ | ఆట |
| ఈగ | బండ | ఊయల | అరక |
| శనగ | మడత | జలజ | జత |

3) పదాలను చదువండి. వేరుగా ఉన్న పదాన్ని గుర్తించి '◯' తో చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| అ) | జత | జడ | జత |
| ఆ) | దండ | దడ | దడ |
| ఇ) | మడమ | మడత | మడమ |
| ఈ) | తడక | తల | తల |
| ఉ) | ఉడుత | ఉమ | ఉడుత |

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఉ | మ | జ | డ |

2) కింది అక్షరాలను చుక్కలను కలుపుతూ రాయండి.

| | | | |
|---|---|---|---|
| ఉ | మ | జ | డ |
| ఉ | మ | జ | డ |

3) కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు తయారుచేయండి. వాటిని రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| క | జ | ఊ | య | ల |
| ల | డ | ట | సం | త |
| ప | న | స | దం | డ |
| ర | గ | డ | ఈ | క |

____________________

____________________


____________________

____________________




## సృజనాత్మకత

1) కింది బొమ్మను చూడండి. మీరూ గీయండి. రంగు వేయండి. పేరు రాయండి.




SCERT TELANGANA






# 11) ఇటుక



మట్టితో చేసిన ఎర్రని ఇటుక
బట్టిలో కాల్చిన ఎర్రని ఇటుక
గోడ కట్టుటకు ఎర్రని ఇటుక
ఇల్లు కట్టుటకు ఎర్రని ఇటుక



SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మలో ఎవరెవరు ఏం చేస్తున్నారు?

2) ఇటుక గురించి చెప్పండి.



## చదువడం

1) ‘ఇటుక’ పదాన్ని గేయంలో గుర్తించండి.

2) కింది పదాలలో ‘ఇ’ అక్షరాన్ని గుర్తించి ‘◯’ చుట్టండి.

| | | |
|---|---|---|
| ఇల | ఇనుము | ఇరుసు |
| ఇటు | ఇంద్రధనస్సు | ఇంధనం |

3) వర్ణమాలలో మీరు నేర్చుకున్న అక్షరాలకు ‘◯’ చుట్టండి.

4) కింది పదాలను చదువండి. వీటిలో ‘ఇ’ అక్షరాన్ని గుర్తించండి.

| | | |
|---|---|---|
| ఇల | ఉలవ | ఊయల |
| ఈత | ఈల | తడక |
| పలక | వరస | వరం |
| నగ | జలజ | ఇవతల |
| ఇంకడం | అమలజడ | ఊటజలం |

SCERT TELANGANA




తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22

## 5) జతపరచండి.

తబల 

ఊయల 

ఇటుక 

పలక 



## రాయడం

**1) కింది పదాలను చూసి అందంగా రాయండి.**

ఇల ఇవతల ఇంక



## సృజనాత్మకత


**1) ఇల్లు బొమ్మకు రంగులు వేయండి.**



SCERT TELANGANA



# 12. ఎలుక-ఏనుగు





ఎలుక ఏనుగు కలిసాయి
పట్నం వీధులు తిరిగాయి
ఏనుగు ఐస్‌క్రీం చూసింది
తొండం చాచి తీసింది
తినమని ఎలుకకు ఇచ్చింది

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మను చూడండి. ఎవరెవరు ఉన్నారు?

2) ఎలుక, ఏనుగు ఏం చేస్తున్నవి?



## చదువడం

1) కింది పదాలలో గీతగీసిన అక్షరాలను పాఠంలో గుర్తించి '◯' చుట్టండి.

అ) ఎలుక ఆ) ఏనుగు ఇ) ఐకమత్యం

2) కింది వాటిని జతపరచండి.

 ఏనుగు

5 ఎలుక

 ఐదు

3) కింది పదాలను చదువండి. పాఠంలో నేర్చుకున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | |
|---|---|---|
| ఎకరం | ఎడమ | ఎద |
| ఏడవ | ఏల | ఏమనగ |
| ఐదవ | గద | రంగం |
| పటపట | బరబర | అవతల |

SCERT TELANGANA

## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.


ఎ ఏ ఐ

2) కింది పదాలను చూసి రాయండి.

ఎడమ ఏతం ఐదవ

## సృజనాత్మకత

1) కింది బొమ్మను చూడండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి.



SCERT TELANGANA



# 13. ఒకటి, ఓడ, ఔషధం

SCERT TELANGANA

1

ఒకటి

ఒకటి ఒకటి ఒకటి

మనమంతా ఒకటి



ఓడ

నీటి మీద ఓడ

సాగిపోయే ఓడ



ఔషధం

వైద్యుడిచ్చు ఔషధం

ఆరోగ్యమిచ్చు ఔషధం



## వినండి - మాట్లాడండి

1) పాఠంలోని బొమ్మల గురించి చెప్పండి.



## చదువడం

1) కింది పదాలు పాఠంలో ఎక్కడ ఉన్నాయో గుర్తించి '◯' చుట్టండి.

ఒకటి ఓడ ఔషధం

2) వర్ణమాలలో ఒ, ఓ, ఔ, ష అక్షరాలను గుర్తించి '◯' చుట్టండి.

3) బొమ్మకు తగిన పదానికి '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| అ) | 1 | ఒర | ఒకటి | ఒంటె |
| ఆ) |  | ఓడ | ఓమ | ఓర |
| ఇ) |  | ఔను | ఔటు | ఔషధం |

4) కింది పదాలు స్పష్టంగా చదువండి.

| | | | |
|---|---|---|---|
| ఒర | ఒక | ఒకటవ | ఔనగ |
| ఓర | ఓడ | ఓమ | ఓయనగ |
| ఔర | ఔషధం | ఔదల | ఔనట |

SCERT TELANGANA



## రాయడం

**1)** కింది అక్షరాలను గళ్ళలో రాయండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఒ | | | | | | | |
| ఓ | | | | | | | |
| ఔ | | | | | | | |

**2)** కింది పదాలను గీతల్లో అందంగా రాయండి.

ఒకటవ ........................ ఓమ ........................ ఔర ........................

........................ ........................ ........................

........................ ........................ ........................

........................ ........................ ........................



## సృజనాత్మకత


**1)** కింది బొమ్మను చూడండి. ఏం జరుగుతున్నదో ఊహించి చెప్పండి.



SCERT TELANGANA



# 14. ఖ, ఛ, ఠ, థ, ఫ



శంఖం

ఖ



పింఛం

ఛ



కంఠం

ఠ



రథం

థ



ఫలం

ఫ



## వినండి - మాట్లాడండి

1) పైన ఉన్న బొమ్మల పేర్లు చెప్పండి.

2) ఆ బొమ్మల గురించి మీకు తెలిసింది చెప్పండి.

SCERT TELANGANA



## చదువడం

1) ఖ, ఛ, ఠ, థ, ఫ వీటిని ఎలా పలకాలలో తెలుసుకొన్నారు కదా! వీటిని 'మహాప్రాణాక్షరాలు' అంటారు. ఈ అక్షరాలను వర్ణమాలలో గుర్తించి '◯' చుట్టండి.

2) గీత గీసిన అక్షరాలలో తేడా గుర్తిస్తూ చదువండి.

| | | |
|---|---|---|
| కరం – ఖరం | పటం – పఠనం | పలక – ఫలకం |
| మంచం – పింఛం | గతం – రథం | కటకం – కంఠం |
| లత – కథ | పతకం – పథకం | శంక – శంఖం |

3) బొమ్మలకు తగిన పదాలతో జతపరచండి.

 ఫలం

 శంఖం

 పింఛం

 రథం

 కంఠం

4) కింది పదాలను స్పష్టంగా చదువండి. ఈ పాఠంలో నేర్చుకున్న అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | |
|---|---|---|---|
| ఖరం | పఠనం | పథకం | పింఛం |
| నఖం | మఠం | రథం | ఫలం |
| శంఖం | కమఠం | పథం | ఫలకం |
| ఖగం | కంఠం | శపథం | కథ |

SCERT TELANGANA



## రాయడం

**1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.**

ఖ ఛ ఠ థ ఫ

**2) కింది పదాలు చదువండి. వాటిని సంబంధిత అక్షరాల కింద రాయండి.**

ఖగం కథ ఫలం మఠం శంఖం మథనం

కథనం ఫలకం కమఠం పథకం నఖం శపథం

| ఖ | ఠ | థ | ఫ |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |



## సృజనాత్మకత

**1) కింది బొమ్మను చూసి మాట్లాడండి.**



SCERT TELANGANA



# 15. ఘ, ఝ, ఢ, ధ, భ




మేఘం

ఘ



ఝషం

ఝ



ఢంక

ఢ



ధనం

ధ



భవనం

భ

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠం బొమ్మలు చూడండి. ఆ బొమ్మల పేర్లు చెప్పండి.
వాటి గురించి మాట్లాడండి.



## చదువడం

1) "ఘ, ఝ, ఢ, ధ, భ" ఈ అక్షరాలను కూడా 'మహాప్రాణాక్షరాలు' అంటారు. వీటిని వర్ణమాలలో గుర్తించండి. స్పష్టంగా పలుకండి.

2) గీత గీసిన అక్షరాల మధ్య తేడాను గుర్తిస్తూ చదవండి.

| | | |
|---|---|---|
| గజం – ఘనం | జలం – ఝరి | డంబం – ఢంక |
| దళం – ధనం | బలం – భయం | దవడ – ధర |
| గద – గంధం | | |

3) కింది పదాలను స్పష్టంగా చదవండి. ఈ పదాలలో 'ఘ, ఝ, ఢ, ధ, భ' అక్షరాలకు '◯' చుట్టండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఘటం | ఝషం | ఢమఢమ | ఆభరణం | ధర |
| సంఘం | ఉష | భగభగ | ఆరంభం | అధమం |
| ఘనత | ఔషధం | ధగధగ | భవనం | సంబంధం |
| అఘం | ఫలం | రథం | జఘనం | బంధం |
| పథకం | వధ | కథ | ఘటన | ఝషం |
| శపథం | ఫలకం | గంధం | లంఘనం | ఢమరు |

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| ఘ | ఝ | ఢ | ధ | భ |

2) కింది అక్షరాలు ఉన్న పదాలను వాటికి చెందిన గడులలో రాయండి.

| ఘ | ఝ | ఢ | ధ | భ |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |



## సృజనాత్మకత

1) కింది బొమ్మను చూడండి. వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నారో చెప్పండి.



SCERT TELANGANA



# 16. హ, ళ, క్ష, ణ, ఱ

| | | |
|---|---|---|
|  | హంస | హ |
|  | తాళం | ళ |
| అ | అక్షరం | క్ష |
|  | వీణ | ణ |
|  | ఱంపం | ఱ |

SCERT TELANGANA



## వినండి - మాట్లాడండి

1) పాఠంలో ఏయే బొమ్మలు ఉన్నాయి? వాటి గురించి చెప్పండి.



తెలంగాణ ప్రభుత్వంచే ఉచిత పంపిణీ 2021-22



# చదువడం

**1) కింది పదాలలో గీత గీసిన అక్షరాలను గుర్తించి చెప్పండి.**

| | | | |
|---|---|---|---|
| సహనం | గళం | పక్షం | కంకణం |

**2) కింది పదాలను చదువండి. వర్ణమాలలో గుర్తించండి.**

| | | | |
|---|---|---|---|
| అహం | అక్షయ | హంస | తహతహ |
| కలశం | సరళ | దళం | గణగణ |
| రక్షణ | భరణం | క్షణం | కళకళ |
| లక్షణం | ఊహ | కణం | వరం |
| హాయం | సహజం | దహనం | మలమల |
| మంగళం | తళతళ | ధవళం | కళంకం |
| భక్షణ | రక్ష | లక్ష | దక్షత |
| గణం | రణం | తక్షణం | గణగణ |
| సంజన | పంజరం | కంజర | వంకర |

ఈత ఈదడం ఊయల ఊపడం పండగ సంబరం

SCERT TELANGANA



## రాయడం

1) కింది అక్షరాలను గీతల మధ్యలో రాయండి.




2) కింది వర్ణమాలను చూడండి. కొన్ని అక్షరాలు లేవు. వాటిని రాయండి.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అ | ☐ | ఇ | ఈ | ☐ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| ఎ | ☐ | ఐ | ఒ | ☐ | ఔ | ఁ | ం | ః | |

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ఖ | ☐ | ఘ | ఙ | | | | | | | |
| చ | ౘ | ఛ | ☐ | ౙ | ఝ | ఞ | | | | | |
| ట | ☐ | డ | ఢ | ణ | | | | | | | |
| ☐ | థ | ద | ☐ | న | | | | | | | |
| ప | ఫ | ☐ | ☐ | మ | | | | | | | |
| ☐ | ర | ☐ | వ | ☐ | ష | ☐ | హ | ☐ | క్ష | ఱ | |

SCERT TELANGANA



3) కింది పదాలను చూసి అందంగా రాయండి.

హంస నడక    రక్షణ కవచం


4) వర్ణమాలలోని అక్షరాలతో పదాలు రాయండి.

| రెండక్షరాల పదాలు | మూడక్షరాల పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |
| | |

SCERT TELANGANA

5) బొమ్మలను చూసి పదాలు రాయండి.














## సృజనాత్మకత

1) వర్ణమాల క్రమంలో అక్షరాలు కలపండి. ఏర్పడిన జంతువుపేరు చెప్పండి. దానిని గురించి మాట్లాడండి.



SCERT TELANGANA